## నియోజకవర్గస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ విజేత విడపనకల్లు

### -నెహ్రూ యువ కేంద్రం, ఆదర్శ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ



వాలీబాల్ పోటీల్లో పాల్గొన్న జట్లతో నిర్వాహకులు

ఉరవకొండ, డిసెంబర్ 27 ప్రభాతవార్త : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో మంగళవారం జరిగిన నియోజకవర్గస్థాయి వాలీబాల్ పోటీల్లో విడపనకల్లు జట్టు విజయం సాధించింది. నెహ్రూ యువ కేంద్రం, ఆదర్శ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పయ్యావుల సోదరుల సహకారంతో టోర్నమెంట్ నిర్వహించగా నియోజకవర్గంలోని ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, బెలుగుప్ప, కూడేరు మండలాల నుండి జట్లు పాల్గొని పోటీ పడ్డాయి. ఫైనల్ మ్యాచ్ విడపనకల్లు, ఉరవకొండ జట్ల మధ్య ఆద్యంతం ఆసక్తిగా కొనసాగగా విడపనకల్లు జట్టుకు విజయం వరించింది. విన్నర్స్, రన్నర్స్ జట్లకు నిర్వాహకులు కప్పులను అందించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసులు, కార్యదర్శి తిమ్మరాజు, రాజవాలి, ఓబులేష్, సీనియర్ క్రీడాకారుడు ఖలంధర్, మని, గంగరాజు, విజయ్, ఉరవకొండ ప్రభుత్వ పాఠశాల పీఈటీ రాజేష్, టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు ప్యారం భరత్, నాయకులు ధన, బన్ని తదితరులు పాల్గొన్నారు.

## భూత్ బంగ్లాను తలపిస్తున్న రెవిన్యూ సమావేశ భవనం..!

### -సంవత్సరాలు గడుస్తుండగా వినియోగించని ఫలితం



ముళ్లపొదలు, పిచ్చి మొక్కల మధ్య రెవిన్యూ సమావేశ భవనం

ఉరవకొండ, డిసెంబర్ 27 ప్రభాతవార్త : పట్టణంలోని మండల కాంప్లెక్స్ అవరణంలో సబ్ జైలుకు ప్రక్కనగల రెవిన్యూ సమావేశ భవనం భూత్ బంగ్లాను తలపిస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోవున్న సమయంలో రెవిన్యూశాఖ సమావేశాలు నిర్వహించుకోవడానికిగాను 5 లక్షల రూపాయల వ్యయంతో రెవిన్యూ సమావేశ భవనాన్ని 2008లో నిర్మించారు. నిర్మాణం పూర్తీ అయిన తరువాత కొంత కాలం ఆ భవనం వినియోగంలో లేకపోగా ఆతరువాత దాన్ని వీఆర్ఓలకు కేటాయించారు. అయితే నూతన రెవిన్యూ (తహశీల్దార్) కార్యాలయానికి ఆ భవనం దూరంగా ఉండటంతో వీఆర్ఓలకు, తహశీల్దార్‌కు మధ్య దూరం ఏర్పడి వివిద సమస్యలపై చర్చించడానికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో ఆ భవనాన్ని మూసివేశారు. నాటి నుండి నేటి వరకు కూడా సదరు రెవిన్యూ సమావేశ భవనాన్ని వినియోగించుకోకపోవడంతో భవనం చుట్టూ ముళ్లచెట్లు, పిచ్చిమొక్కలు పెరిగిపోయి భవనం పాడుబడుతోంది. రెవిన్యూ అధికారులు వెంటనే స్పందించి భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాల్సి ఉంది.

## మోడల్ స్కూల్ ఆర్టీసీ బస్సుకు స్టార్టింగ్ ట్రబుల్..!

### -విద్యార్థులే తోయాల్సిన దుస్థితి



ఆర్టీసీ డిపో వద్ద మంగళవారం ఉదయం మోడల్ స్కూల్ ఆర్టీసీ బస్సును తోస్తున్న విద్యార్థులు

ఉరవకొండ, డిసెంబర్ 27 ప్రభాతవార్త : ఉరవకొండ నుండి చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, పాలిటెక్నిక్ కళాశాలకు వెళ్లే ఉరవకొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మంగళవారం స్టార్టింగ్ ట్రబుల్‌తో బస్టాండ్‌లో మోరాయించడంతో విద్యార్థులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఉదయం పాఠశాల, కళాశాలలకు వెళ్లే బస్సు బస్టాండ్‌లోకి రాగా విద్యార్థులందరూ ఎక్కి కూర్చున్నారు. అయితే బస్సు స్టార్ట్ కాకపోవడంతో డ్రైవర్, కండక్టర్లు బస్సును తోయాలని సూచించారు. దీంతో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులందరూ కిందకు దిగి బస్సును అటు ఇటు దాదాపు అరగంటకుపైగా తోయగా చివరికి అది స్టార్ట్ అయింది. దీంతో అలసిపోయిన విద్యార్థులు అందులో ఎక్కి పాఠశాల, కళాశాలలకు గంట ఆలస్యంగా పయణమయ్యారు. బస్సు మోరాయించిన క్రమంలో డిపో అధికారులు మరో ప్రత్యామ్నాయ బస్సును ఏర్పాటు చేయకపోవడం విశేషం.

## చిన్నముష్టూరులో నివాసగృహంలో చోరీ..!

### -3 తులాల బంగారం, రూ.20వేల నగదు అపహరణ



చోరీ జరిగిన ఇంటివద్ద బాధిత దంపతులు కురుబ జయరాములు, లక్ష్మి

ఉరవకొండ, డిసెంబర్ 27 ప్రభాతవార్త : మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోని ఒక నివాసగృహంలో రెండు రోజుల క్రితం చోరీ జరుగగా దొంగలు 3 తులాల బంగారు ఆభరణాలతోపాటు 20వేల రూపాయల నగదును ఎత్తుకెళ్లారు. బాధితులు కురుబ జయరాములు, లక్ష్మి దంపతులు పోలీసులకిచ్చిన పిర్యాదు మేరకు వివరాల్లోకి వెళితే...అనారోగ్యంతో వజ్రకరూరు మండలం గంజికుంటలోని పుట్టినింట్లోవున్న తన భార్య లక్ష్మిను పిలుచుకొని రావడానికి వెళ్లానని జయరాములు తెలిపారు. భార్యను పిలుచుకొని సోమవారం ఇంటికి వచ్చి చూస్తే చోరీ జరిగినట్లు గుర్తించామన్నారు. ఇంట్లో ఎవరూ లేకపోవడాన్ని అదునుగా చేసుకొని దొంగలు ఇంటి తాళం పగుల గొట్టి లోపలికి చొరబడి బీరువా బద్దలు కొట్టి అందులోని నగలు, నగదు ఎత్తుకెళ్లారని వివరించారు.

## వచ్చేశాయి కొత్త రేషన్ కార్డులు

అగళి, డిసెంబర్ 27 ప్రభాతవార్త : రేషన్ కార్డుల కోసం నెలల తరబడి నిరీక్షించిన దరఖాస్తు దారులకు శుభవార్త వచ్చింది. మండలంలో కొత్త రేషన్‌కార్డులకు అర్హులుగా ఉండి దరఖాస్తు చేసుకున్న వారికి కొత్త రేషన్‌కార్డులను సత్వరమే పంపిణీ చేయనున్నట్లు తహశీల్దారు జీలాని, డిప్యూటీ తహశీల్దారు సుబ్బారావు, ఆర్ఐ గుర్రన్న తెలిపారు. ముందుగా డిజిటల్ అసిస్టెంట్లకు, విఆర్ఓలకు, వాలెంటీర్లకు అనంతరం డిప్యూటీ తహశ్సల్దారు ఆర్ఐ, తహశీల్దారుల వరకు దీని ప్రాధాన్యత ఉంటుందని, వీరందరి లాగిన్‌లు పూర్తి అయిన తర్వాత తిరిగి విఆర్ఓ లాగిన్‌కు పోయి అంతిమంగా తహశీల్దారు సంతకంతో కొత్త రేషన్‌కార్డులు పేదలకు అందుతాయి. ఈవిధంగా ఇప్పటికే మండలంలో దాదాపు 110 రేషన్‌కార్డులు సిద్ధమయ్యాయి. ఈ సమయంలోనే కార్డులో కొత్తగా చేరికలు, కార్డు నుంచి తీసి వేతలు, కొత్త రేషన్‌కార్డులకు ప్రభుత్వం వెసులు బాటు కల్పించింది. ఈ అవకాశాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## గుత్తిలో సిపిఐ ఆవిర్భావ దినోత్సవం

గుత్తి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

కార్మికులు, కర్షకులు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ నిరంతరం పోరాడుతుందని గుంతకల్లు నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, మండల కార్యదర్శి రామదాసులు పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం సిపిఐ 98 ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సిపిఐ పార్టీ పతాకావిష్కరణ గావించి ప్రజల పక్షాన పోరాడేది సిపిఐ పార్టీ అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, నరసింహయ్య, షఫి, మధు, రాజు, మహమ్మద్, నూర్జహాన్, రమణ, నజీర్, రజాక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గవిమఠం 7వ పీఠాధిపతి 31వ పుణ్యారాధన

### -భక్తిశ్రద్ధలతో శ్రీ గణపతిపూజ, రుద్రాభిషేకాలు

### -ఉత్తరాధికారి, కళ్యాణస్వామిల ఆధ్యాత్మిక సందేశాలు



మఠం 7వ పీఠాధిపతి విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ, డిసెంబర్ 27 ప్రభాతవార్త : పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ గవిమఠ సంస్థానం 7వ పీఠాధిపతి జగద్గురు శ్రీ కరిబసవ రాజేంద్ర మహాస్వాములవారి 31వ పుణ్యారాధన కార్యక్రమాలు శ్రీ శుభకృత్‌నామ సంవత్సరం పుష్య మాస చవితి మంగళవారం స్థానిక మఠంలో ఘనంగా జరిగాయి. 8వ పీఠాధిపతి శ్రీ యాదవగిరి శూన్య సింహాసనాధీశ్వర జగద్గురు శ్రీ చెన్నబసవ రాజేంద్రమహాస్వామి వారి ఆదేశాల మేరకు జరిగిన పూజా కార్యక్రమాల్లో మఠం ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ శ్రీ కరిబసవ రాజేంద్ర మహాస్వామి, ఆదోని చౌకీమఠం శ్రీ కళ్యాణస్వామి, సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మ పాల్గొన్నారు. సుప్రభాతసేవతో ఆరాధనోత్సవాలు ప్రారంభంకాగా భక్తిశ్రద్ధలతో శ్రీ గణపతిపూజ, రుద్రాభిషేకాలు కొనసాగాయి. పూజల అనంతరం భక్తులకు స్వాముల దివ్య ఆధ్యాత్మిక సందేశం, మధ్యాన్నం మహాగణారాధన (అన్నదానం) కార్యక్రమాలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో మఠం ఏజెంట్ పి.రాజన్నగౌడ్, అర్చకులు కిరణ్, దేవాదాయశాఖ సహాయ కమీషనర్ కార్యాలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



అధ్యాత్మిక సందేశానిస్తున్న శ్రీ కళ్యాణిస్వామి

## ఘనంగా శ్రీఅయ్యప్పస్వామి గ్రామోత్సవం



అయ్యప్పస్వామి గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి, డిసెంబర్ 27 ప్రభాతవార్త : పట్టణంలోని హరిహరపుత్ర శ్రీ అయ్యప్పస్వామి దేవస్థానంలో మంగళవారం మండల పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గణపతి హోమం, అభిషేకాలు నిర్వహించారు. పడిపూజ కార్యక్రమాన్ని మాలదారులసమక్షంలో నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని వుంచి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. మాలదారణ భక్తులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన వారిని అలరించాయి. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ద్విచక్రవాహనాల ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిమృతి



మానేని కిష్టయ్య (ఫైల్‌ఫోటో)

కొత్తచెరువు, డిసెంబర్ 27, ప్రభాతవార్త : ఈ నెల 23వ తేది జరిగిన ద్విచక్రవాహనాలప్రమాదంలో బుక్కపట్నం మండలం, చంద్రాయునివల్లి గ్రామానికి చెందిన మానేని కిష్టయ్య(46) అనే వ్యక్తి మృతి చెందాడు. కొత్తచెరువు ఎస్ఐ కె.ఎం.లింగన్న అందించిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బుక్కపట్నం కు చెందిన భాస్కర్ రెడ్డిముదిగుబ్బ వైపు వెళుతుండగా, చంద్రాయునిపల్లినుండి బుక్కపట్నం వైపుకు వ్యవసాయ కూలిపనుల నిమిత్తం వస్తున్న మానేని కిష్టయ్యలు ఒకరికొరు ఢీకొన్నా రు. ఈ దుర్ఘటనలో మానేని కిష్టయ్యకు వెన్నెముకకు తీవ్ర గాయాలు కావడంతో ఆయనను హుటాహుటిన 108లో శ్రీసత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. అయితే మెరుగైన చికిత్సల కోసం అనంతపురం మరియు బెంగుళూరుకు తరలించినా ఫలితం లేకపోయింది. దీంతో వైద్యుల సూచనల మేరకు వారు ఆయనను స్వగృహానికి తీసుకురాగా, అక్కడే మృతిచెందినట్లు బంధువులు, పోలీసులు తెలిపారు. ఈయనకు భార్య రమణమ్మ, ఇద్దరుపిల్లలు వేణు,చైతన్యలు కలరు. వ్యవసాయ కూలిపనులతోనే జీవనం సాగిస్తున్న కిష్టయ్య మృతితో ఆ కుటుంబంలో తీవ్ర విషాదఛాయలు నెలకొన్నాయి. ప్రభుత్వం అన్ని విధాల చేయూతనందించి ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలన్ని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయమైన కొత్తచెరువు పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు.

## కనేకల్ వైసీపీ లీడర్ కె. జయరామిరెడ్డి ప్రభుత్వ భూ కబ్జా

### - సెంటు రూ. 10 లక్షలు.. 6 సెంట్లు ప్రభుత్వ స్థలంలో దర్జాగా భవనాలు -ఏడు రోజుల్లోపు తొలగించుకోవాని పంచాయతీ సెక్రటరి నోటీసు



పంచాయతీ సెక్రటరి పంపిన నోటిసు



నిర్మించుకున్న భవనం

కనేకల్లు, డిసెంబర్ 27 ప్రభాతవార్త : మండలంలో వైసీపీ నాయకుడు కె. జయరామిరెడ్డి కనేకల్లు గ్రామ పంచాయతీ కనేకల్లు బస్టాండ్ నుంచి ఉరవకొండకు వెళ్లే మెయిన్ రోడ్డు సమీపాన హెచ్ఎల్‌సి ప్రభుత్వ భూమి సెంటు రూ. 10 లక్షలు విలువ చేసే 6 సెంట్ల భూమిని నాకు ఎవరూ అడ్డు చెప్పేంది అన్న రీతిలో కబ్జా చేసి దర్జాగా భవన నిర్మాణాలు చేపట్టి పైన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించుకున్నారు. కనేకల్లు గ్రామ పంచాయతీ, ఉరవకొండ రోడ్డు సమీపాన హెచ్ఎల్‌సీ భూమిని కె. జయరామిరెడ్డి, సన్‌ఆఫ్. రామకృష్ణారెడ్డి , ప్రభుత్వ భూమి అక్రమించుకుని షాపింగ్ కాంప్లెక్స్ భవన నిర్మాణం పూర్తి చేసుకున్న డోర్‌నెం: 19-85 నుంచి 19-94 వరకు ఉన్న షాపుల పైన నిర్మాణాలు చేపట్టారని, పంచాయతీ రాజ్ చట్టం 1994 మేరకు సెక్షన్ 96, 98 ప్రకారం నేరమని .భూ అక్రమణ చేసుకుని దర్జాగా భవన నిర్మాణాలు చేసుకున్న కె. జయరామిరెడ్డి ఏడు రోజుల్లోపు స్వయంగా నిర్మాణాలను తొలగించుకోవాలని లేని పక్షంలో చట్ట పరంగా చర్యలు తీసుకోవాలి్సవస్తోందని కనేకల్లు గ్రామ పంచాయతీ సెక్రటరి కె.జయరామిరెడ్డికు హెచ్చరిక నోటీసు పంపారు. ఏడు రోజుల్లో జయరామిరెడ్డి భవనాలను తొలగించుకుంటారా ? పంచాయతీ అధికారులు తొలగిస్తారా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ అయ్యప్పస్వామి గ్రామోత్సవం

### -బారులుతీరిన కన్యల ఆధ్వర్యంలో జ్యోతుల ఊరేగింపు



వాల్మీకి సర్కిల్‌లో అయ్యప్పస్వామి మండల పూజా కార్యక్రమం నిర్వహిస్తున్న భక్తులు



గ్రామోత్సవం సందర్భంగా కన్యలు జోతుల ఉత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం -ప్రభాతవార్త : స్థానిక శ్రీ అయ్యప్పభక్తుల ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి భక్తిశ్రద్దలతో శ్రీ అయ్యప్పస్వామి గ్రామోత్సవాన్ని కన్యలు జ్యోతులను చేతబట్టి ముందువరుసలో నడవగా, మంగళవాయిద్యాలు మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా ప్రత్యేక పూలతో అలంకరించి ప్రత్యేక వాహనంలో శ్రీ అయ్యప్పస్వామి విగ్రహాన్ని ఊరేగింపు జరిపారు. ఈ సందర్భంగా స్థానిక వాల్మీకి సర్కిల్‌లో శ్రీ అయ్యప్ప భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, పెద్దఎత్తున అన్నదానం నిర్వహంచారు. అనంతరం రాత్రి పట్టణ పురవీధుల గుండా శ్రీ అయ్యప్పస్వామి విగ్రహాన్ని ఊరేగింపు నిర్వహించారు. అనంతరం శ్రీ అయ్యప్పస్వామి ఊరేగింపును రాత్రి అలయం చేరుకోగానే అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై శ్రీ అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామియే శరణం అయ్యప్ప అంటూ భక్తి పారవశ్యంతో భక్తులు కొనియాడారు. కాగా గ్రామోత్సవం సందర్భంగా స్థానిక మంత్రి ఉషశ్రీచరణ్ అలయాన్ని సందర్శించి శ్రీ అయ్యప్పస్వామి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అలయ కమిటీ అధ్వర్యంలో మంత్రికి ఘనస్వాగతం పలుకుతూ, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేసారు. ఈకార్యక్రమంలో గురుస్వామితో పాటు వైకాపా నాయకులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గర్భిణీలకు, పిల్లకు పౌష్టికాహార మెనూ ప్రకారం అందించండి



మాట్లాడుతున్న ఎంపిపి భాగ్యమ్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జయంతి

కనగానపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త : గర్భిణీలకు పిల్లలకు పౌష్టికాహారం మెనూ ప్రకారం అందించాల్సిన బాధ్యత అంగన్‌వాడీ కార్యకర్తలపై ఉందని ఎంపిపి భాగ్యమ్మ అన్నారు. మండల పరిధిలోని తూంచర్ల గ్రామంలో మంగళవారం తగరకుంట క్లస్టర్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జయంతి ఆధ్వర్యంలోసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిపి మాట్లాడుతూ.. పిల్లలకు, గర్భిణీలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలని వారికి ఆమె తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, అంగన్‌వాడీ ఆయాలు పాల్గొన్నారు.

## మామిళ్లపల్లిలో ఇదేం ఖర్మ

### - పాల్గొన్న మాజీమంత్రి పరిటాల సునీత



ఇళ్లకు స్టిక్కర్లను అతికిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

కనగానపల్లి, డిసెంబర్ 27 ప్రభాత వార్త : మండలంలోని మామిళ్లపల్లి గ్రామంలో మంగళవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి మాజీ మంత్రి పరిటాల సునీత హాజరయ్యారు. ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఆమె మాట్లాడుతూ.. పింఛన్లు తొలగించడం అన్యాయమన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ఇదేం ఖర్మ పోస్టర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోమండల టిడిపి కన్వీనర్ యాతం పోతులయ్య, మాజీ సర్పంచులు బిల్లే నారాయణస్వామి, కునుతూరు శంకర్‌రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తేదేపాతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

### -మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



సమావేశంలో మాట్లాడుతున్న గుండుమల తిప్పేస్వామి

గుడిబండ, డిసెంబర్ 27 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఎస్.రాయపురం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తెలుగు దేశంపార్టీ రాష్ట్రకార్యదర్శి డా.శ్రీనివాస్‌మూర్తిపాల్గొన్నారు. ఈసందర్భంగా గుండుమల తిప్పేస్వామిమాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వంలో సామాన్యలు కష్టాలు తప్పడం లేదని, నిత్యాసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, ఇంటి పన్ను, చెత్తపన్ను అంటూ విపరీతంగా ప్రజలపై పన్నుల భారం వేసి సామాన్యప్రజలకు అష్టకష్టాలు పాలు చేస్తోందని ప్రభుత్వంపై మండి పడ్డారు. రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌మూర్తి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.రాయపురం పంచాయితీ అనిల్‌కుమార్, మంజునాథ్, చంద్రప్ప, ఈరన్న, తిప్పేస్వామి, వైఎస్ఆర్‌సిపి నుంచి తేదేపాలోకి చేరారు. వీరికి గుండుమల తిప్పేస్వామి పార్టీ కండువాలను వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మద్దనకుంటప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, జిల్లా లింగాయత్ అధ్యక్షులుదేర్గేష్, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, మాజీ ఆసుపత్రి కమిటీ చైర్మన్ శివకుమార్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు లక్ష్మినరసప్ప, భీమరాజు, రిటైర్డ్ డాక్టర్ కృష్ణమూర్తి, మాజీ సర్పంచులు, రామతమ్మన్న, హనుమంతరాయప్ప, రాయపురం నాగేంద్రప్ప, సన్నీరప్ప,కొంకల్లు రామాంజి, మాజీసర్పంచు సన్నమారప్ప, మాజీ ఎంపిటిసి భోజరాజు, నజీర్, బాదిపల్లెప్ప,కొంకల్లు నాగరాజు, కొంకల్లు హనుమేష్ తదితర తెలుగు దేశం పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సభకు హాజరైన ప్రజలు

## వ్యవసాయ రుణాలు మాఫీ చేయండి

### - కర్ణాటక గ్రామీణబ్యాంకు వద్ద రైతుల ఆందోళన



కేజీబీ కార్యాలయం వద్ద నిరవధిక ధర్నా చేపట్టిన రైతులు

బళ్లారి, డిశంబర్27, ప్రభాతవార్త ;

వ్యవసాయ రుణాలను మాఫీ చేయాలని తీసుకున్న రుణాలకు 30 శాతం రుణాలు కట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు, తీసుకున్న రుణాలకు ఒకేసారి రుణం (ఓటీఎస్) తీరేలా స్పష్టమైన ఆదేశం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది రైతులు కర్ణాటక రైతుసంఘం నేతృత్వంలో కర్ణాటక గ్రామీణ బ్యాంకు వద్ద నిరవధిక ధర్నా ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంలో పత్రికాగోష్టిలో మాట్లాడిన రైతుసంఘం అధ్యక్షుడు కరూరు మాధవరెడ్డి మాట్లాడుతూ బ్యాంకు ఎదుట వారం రోజులుగా నిరవధికంగా పోరాటం చేస్తున్న రైతులకు రుణాలను తీర్చే విషయమై మాట్లాడేందుకు పోలీసులు బ్యాంకులోకి ప్రవేశించేందుకు అవకాశం కల్పించడంలేదని ఆరోపించారు. భూముల పరిశీలన అంటూ యేటా రూ.3200 రుసుము విధిస్తున్నారని, నోటీసులకు రూ.2 వేలు రుసుము విధిస్తున్నారని, ఇలా పగలు దోపిడీకి బ్యాంకర్‌లు పాల్పడుతూ రైతుల్ని తీవ్ర మానసిక వ్యధకు గురి చేస్తున్నారని తెలిపారు. గత ఒక సంవత్సరం నుంచి బ్యాంకులో జరుగుతున్న అక్రమాలపై తాము పోరాటం జరుపుతున్నట్లు తెలిపిన ఆయన అతివృష్టి, వరదల కారణంగా పంటలు నష్టపోయి రైతాంగం కుదేలయ్యిందని, రుణాలు మాఫీ చేస్తే గానీ రైతులు బతికి బట్టకట్టరని తెలిపిన ఆయన, లేదా అసలు రుణంలో 30 శాతం రుణాలు చెల్లించేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని, ఆ మేరకు రైతులకు అవకాశం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తాము వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లినా బ్యాంకు వారు వినతి పత్రం తీసుకునేందుకు సిద్ధంగాలేరని ఆరోపించారు. కార్పొరేట్ కంపెనీల రుణాలు మాఫీ చేసినట్లుగానే తమ రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. గత సెప్టెంబర్‌లో ఓటీఎస్‌కు అవకాశం ఇచ్చినా అందులో స్పష్టమైన ఆదేశంలేదని, ఎస్‌బీఐ, దేనా, బ్యాంకుల పది శాతం రుణాలు చెల్లించి పరిష్కరించినట్లు, మీరు చేయాలన్న రైతుల డిమాండ్ అని చెప్పారు. తాము పోరాటం జరిపేందుకు బ్యాంకు ఎదుట టెంటు వేసేందుకు కూడా అవకాశం ఇవ్వకుండా బ్యాంకు అధికారులు దౌర్జన్యం చేస్తున్నారని, ఎండలోనే తాము కూర్చొని తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంలో లేపాక్షి, వినోద్‌గౌడ, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బళ్లారిలో ఆశా కార్యకర్తల భారీ ప్రతిఘటన



డీసీ కార్యాలయం వద్ద ప్రతిఘటన చేస్తున్న ఆశా కార్యకర్తలు

బళ్లారి, డిశంబర్27, ప్రభాతవార్త ;

వేతనాలు పెంచాలని, న్యాయయుత డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ వందలాది మంది ఆశా కార్యకర్తలు నగరంలో మంగళవారంనాడు ప్రతిఘటన చేపట్టారు. కర్ణాటక రాష్ట్ర సంయుక్త ఆశా కార్యకర్తల సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు నగరంలో తొలుత ర్యాలీ ప్రదర్శన నిర్వహించి, జిల్లాధికారి కార్యాలయం వద్దకు చేరుకుని ప్రతిఘటనకు బైఠాయించారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని ఇప్పటికే పలుమార్లు విజ్ఞప్తులు చేసినా ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లభించడంలేదని, ప్రతిఘటనకు నేతృత్వం వహించిన ఏఐయూటీయూసీ జిల్లా కార్యదర్శి డా.ప్రమోద్ ఆరోపించారు. ఆశా కార్యకర్తలకు కేటాయించిన రెండు గంటల వ్యవధితో కూడుకున్న పనులతో పాటు నేడు ప్రభుత్వపు అన్ని యోజనలు, కార్యక్రమాల్లోనూ ఆశా కార్యకర్తలు విధులు నిర్వహిస్తున్నారని, ఎన్నికల సందర్భంలోనూ ఆశా కార్యకర్తల్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకుంటుందని, అయితే వారికి చెల్లిస్తున్న గౌరవ ధనం మాత్రం పెంచలేదని, కనీసం కార్మిక చట్టం నిబంధన ప్రకారం కూడా ఆశా కార్యకర్తలకు వేతనాలు అందడంలేదని, కనీస వేతన చట్టం అమలుకు కూడా ఆశా కార్యకర్తలు నోచుకోక దుర్భర పరిస్థితి ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రభుత్వాలు మాత్రం నూతన యోజనలు ప్రారంభించి వాటి ప్రయోజనం పొందుతున్నారని, యోజనల్లో కీలకపాత్ర పోషించిన ఆశా కార్యకర్తలకు మొండిచేయి చూపిస్తున్నారని విమర్శించారు. కావాల్సినంత ప్రచారం ఆయా ప్రభుత్వాలు పొంది ఆశా కార్యకర్తల్ని పట్టించుకోకపోవడం అన్యాయమని ఆక్రోశం వ్యక్తం చేశారు. సంఘం జిల్లా గౌరవాధ్యక్షురాలు ఎ.శాంత మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు కనీస గౌరవధనం రూ.12 వేలకు పెంచాలని, ఆశా కార్యకర్తలకు ఇబ్బందికరంగా ఉన్న ఆర్‌సీహెచ్ పోర్టల్, మొబైల్ యాప్ ఆధారిత పనులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం బెళగావిలో జరుగుతున్న శీతాకాలపు అసెంబ్లీ సమావేశాల్లో ప్రజాప్రతినిధులైన ఎమ్మెల్యేలు, మంత్రుల దృష్టికి ఆశా కార్యకర్తల సమస్యలు తీసుకెళ్లి సభలో చర్చించి ఆశా కార్యకర్తల సమస్యల్ని పరిష్కరించాలని చెప్పారు. ప్రభుత్వాన్ని ఒప్పించి ఆశా కార్యకర్తలకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో సంఘం జిల్లా కార్యదర్శి గీత, నాయకులు రేష్మ, రామక్క, జలజాక్షి, వీరమ్మ, షాహీరాబేగం, మహాలక్ష్మి తదితర వందలాది మంది ప్రతిఘటనలో పాల్గొన్నారు.

## బీజేపీకి దమ్మూరు శేఖర్ రాజీనామా

బళ్లారి, డిశంబర్27, ప్రభాతవార్త ;

మాజీ మంత్రి గాలి జనార్దన్‌రెడ్డి నూతన పార్టీ కళ్యాణరాజ్య ప్రగతిపక్ష ప్రకటించిన నేపథ్యంలో బీజేపీలోని ఆయన మద్దతుదారులు కొందరు రాజీనామాబాట పట్టారు. మాజీ బుడా అధ్యక్షుడు, బళ్లారి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు దమ్మూరు శేఖర్ మంగళవారం రాజీమానా చేశారు. గాలి జనార్దన్‌రెడ్డికి బీజేపీ పార్టీ నుంచి జరిగిన అన్యాయానికి నిరసనగా తాను జిల్లా ఉపాధ్యక్షానికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. దమ్మూరు శేఖర్ రాజీనామాతో జిల్లా, రాష్ట్ర బీజేపీ పార్టీకి షాక్ ఇచ్చినట్లయ్యింది. దక్షిణభారత దేశంలో బీజేపీ అధికారంలోకి తీసుకురావడంలో గాలి జనార్దన్‌రెడ్డి పాత్ర అమూల్యమైనదని, అయితే జనార్దన్‌రెడ్డిని పార్టీ క్రమేణా నిర్లక్ష్యం వహిస్తూ వచ్చిందని, ఇది సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. తన తదుపరి నిర్ణయం త్వరలో ప్రకటిస్తానని, రాజీనామా లేఖను జిల్లల బీజేపీ అధ్యక్షుడికి పంపుతున్నట్లు దమ్మూరు శేఖర్ తెలిపారు.

## ద్విచకవ్రాహనాలు వేలం

### - ప్రభుత్వానికి రూ.3,28,630 ఆదాయం



వేలంపాట నిర్వహిస్తున్న దృశ్యం

కనేకల్లు, డిసెంబర్ 26 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని స్థానిక సెబ్ పోలీసు స్టేషన్‌లో చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడి పట్టుపడిన 10 ద్విచక్రవాహనాలకు మంగళవారం డిటిఎఫ్ ఇన్స్‌స్పెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. వేలం పాట దారులు పాల్గొని వేలం పాట పాడగా రూ.3,28,630 లు ప్రభుత్వానికి ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ. ఎస్ఐ, సిబ్బంది వేలం పాట దారులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 27-12-2022 PM 09:42 Page 1



## పిట్టల దొర యాత్ర చేస్తూ నోటికొచ్చినట్లు మాట్టాడితే సహించం..!

-టీడీపీ ప్రభుత్వ హయాం 2018లోనే రోడ్లు మంజూరయ్యాయి

-బీసీలకు ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ సముచిత స్థానం కల్పిస్తున్నారు

-వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలుపు పయ్యావులదే విశ్వకు రాజకీయ సమాధే

-విలేఖరుల సమావేశంలో ప్రణయ్‌రెడ్డిపై టీడీపీ నాయకుల ధ్వజం



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

ఉరవకొండ, డిసెంబర్ 27 ప్రభాతవార్త : విజయ సంకల్ప యాత్ర అంటూ పిట్టలదొర యాత్ర చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి తనయుడు ప్రణయ్‌రెడ్డి నోటికొచ్చినట్లు ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ సోదరుల గురించి అవాకులు చవాకులు పేలితే టీడీపీ కార్యకర్తలు సహించరని తగిన బుద్ధి చెబుతారని తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పట్టణంలోని స్థానిక నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళ వారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎన్.విజయభాస్కర్, కార్యదర్శి మోపిడి గోవిందు, బెలుగుప్ప మండల అధ్యక్షుడు ప్రసాద్, ఇంద్రావతి మాజీ సర్పంచులు ఎర్రగుంట్ల వెంకటేశులు, బోయ ఓబులేసు, బెలుగుప్ప మల్లి, రహంతుల్లా, వరప్రసాద్, తదితరులు మాట్లాడుతూ 1994లో ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత పయ్యావుల కేశవ్ నియోజకవర్గంలోని 25 గ్రామాల్లో ఫ్యాక్షనిజం, నక్సలిజం లేకుండా ప్రజలు ప్రశాంతంగా జీవించేలా కృషి చేశారన్నారు. తన తండ్రి, సోదరుడి మృతిని పయ్యావుల కుటుంబమే కారణమంటూ ఏడ్చుకొంటూ 2004లో ఎన్నికల్లో పోటీ చేసినా విశ్వేశ్వరరెడ్డి ఓడిపోయారన్నారు. ఎమ్మెల్యే కేశవ్ 6 సార్లు పోటీచేసి 4 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఒకసారి ఎమ్మెల్సీ అయితే 4 సార్లు పోటీచేసి నిత్యం పార్టీలు మారుస్తూ విశ్వేశ్వరరెడ్డి కేవలం ఒక్కసారి మాత్రమే గెలిచారని ఎద్దేవా చేశారు. తెలుగు రాష్ట్రాల్లో పరిచయం అక్కర్లేని రాజకీయ నేత ఎమ్మెల్యే కేశవ్‌ను తిట్టడమే పనిగా పెట్టుకొని నోటికొచ్చినట్లు మాట్లాడితే నాయకుడినవుతానని ప్రణయ్ అనుకొంటున్నట్లు ఉన్నాడని అది ఏ నాటికీ జరుగదన్నారు. ప్రణయ్ ప్రశాంతంగా ఉన్న గ్రామల్లో విద్వేషాలు రెచ్చగొట్టి, కులాల మధ్య చిచ్చు పెట్టి ఫ్యాక్షన్‌ను ప్రేరేపించేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గత టీడీపీ ప్రభుత్వంలో 2018లో పంచాయతీరాజ్ మంత్రిలో లోకేష్ ఉన్నసమయంలో రాష్ట్ర వ్యాప్తంగా 3వేలపై చీలకు కోట్లతో రోడ్లు మంజూరుకాగా నాడు టెండర్లు జరిగాయని అయితే ఎక్సెస్ టెండర్ల కారణంగా రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో మాత్రమే పనులు ఆగిపోవాల్సి వచ్చిందన్నారు. వైసీపీప్రభుత్వం అదే జీఓను మళ్లీ కొనసాగింపు చేస్తే తాను, తన తండ్రేదో కష్టపడి రోడ్లు మంజూరు చేయించినట్లు ప్రగల్భాలు పలుకుతున్నారని నాటి జీఓ పత్రాలు ప్రదర్శించారు. గడిచిన మూడున్నరేళ్లలో ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు తప్ప నియోజకవర్గానికి విశ్వ ప్రత్యేకించి తెచ్చింది, చేసిందేమీ లేదన్నారు. ఆవులన్న ప్రైవేటు కార్యక్రమంలో సీనియర్ నాయకుడు పాల్గొనడంతో అతనికి తాను లేచి కుర్చీ ఇచ్చానని అంతేగాని తనకు ఎమ్మెల్యే అవమాన పర్చలేదని బెలుగుప్ప మల్లి పేర్కొన్నారు. మంత్రి పెద్దిరెడ్డి జిల్లా పర్యటనకు వచ్చినపుడు తోటి మంత్రి ఉషశ్రీ, ఎంపీ, జెడ్పీ ఛైర్మెన్, పార్టీ అధ్యక్షుడు అందరినీ నిల్చోబెట్టి తాను మాత్రమే కూర్చొని ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన విషయాన్ని గుర్తుకు తెచ్చుకోవాలని ఏ పార్టీ ఎవరిని అవమానిస్తుందో స్పష్టమౌతుంన్నారు. వచ్చే ఎన్నికల్లో కేశవ్ గెలుపు విశ్వ డిపాజిట్లు సైతం రాకుండా పరాజయం ఖాయమన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్లు దేవినేని పురుషోత్తం, రేగటి నాగరాజు, బి.సి.మారెన్న, నాయకులు నెట్టం రాంబాబు, చాబాల ఎర్రిస్వామి, పి.రాజేష్, మురళి, శివయ్య, ప్రసాద్, ప్యారం కేశవానంద, అల్లాబకాష్, ఖలందర్ తదితరులు పాల్గొన్నారు.

## వాలెంటీర్లు, సచివాలయ ఉద్యోగులు సక్రమంగా పనిచేయండి- ఎంపిడిఓ ఆగ్రహం



వాలెంటీర్లతో మాట్లాడుతున్న ఎంపిడిఓ

అగళి, డిసెంబర్ 27 ప్రభాతవార్త : మండలంలోని వాలెంటీర్లు, సచివాలయ ఉద్యోగులు సక్రమంగా పనిచేయాలని లేనిచో శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపిడిఓ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం అగళి సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం ఆయుష్మాన్‌భవన్, ఆరోగ్యశ్రీ కార్డులు, చేయూత లాంటి పనులను వేలకు పనిచేయాలని ఇందులో మండలం వెనుకబడిందని ఉన్నతాధికారులు మాపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, వాలెంటీర్లు, సచివలాయ ఉద్యోగులు వేటిని గుర్తించక నిర్లక్ష్యం వహిస్తున్నారని, ప్రభుత్వం, కలెక్టర్ మనకు పనులు చేయాలని ఒత్తిడి విధిస్తున్నా మీ నుంచి స్పందన రావడం లేదని ఉన్నతాధికారులతో మనం ఇబ్బందులకు గురవుతున్నారని, మీరంతా కలిసి కట్టుగా కలెక్టర్ చెప్పిన పనులను పూర్తి చేయాలని, సచివాలయం నుంచి ఏ ప్రజాహిత పనులు చేయడానికైనా సమయం విధించిందని తెలిపారు. పెన్షన్లు, రేషన్‌కార్డులు, ఇళ్ల పట్టాలు, ఫ్యామిలీ సర్టిఫికెట్లు, పాస్‌పుస్తకాలు, జనన, మరణ పత్రాలు, సబ్ డివిజన్ పత్రాలు ఇలా సచివాలయంలో ఏ పనులనైనా ప్రజలకు సక్రమంగా చేయకుంటే చర్యలు తప్పకుండా తీసుకుంటామని ఘాటుగా హెచ్చరించారు.

## రాష్ట్రంలో మహిళా వ్యతిరేక, సైకో పాలన నడుస్తోంది

- ప్రభుత్వంపై తేదేపా రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి సవిత మండిపాటు



మాట్లాడుతున్న తేదేపా రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి సవిత, తేదేపా నాయకులు

పెనుకొండ, డిసెంబర్ 27 ప్రభాతవార్త : రాష్ట్రంలో మహిళ వ్యతిరేక సైకో పాలన నడుస్తోందని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి సవిత అన్నారు. మంగళవారం పట్టణంలోని సవిత కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో లక్షలాది మంది పెన్షన్లు అన్యాయంగా తొలగిస్తున్నారన్నారు. వైకాపా అధికారం చేప్టిన నాటి నుంచి రూ.3వేల పెన్షన్ ఇస్తామని చెప్పిన జగన్‌రెడ్డి అధికారంలోకి రాగానే మాట మార్చి మడమ తిప్పాడని విమర్శించారు. ఒంటరి మహిళ, వితంతు పెన్షన్ రకరకాల సాకులతో పెన్షన్లు తీసివేస్తే వారు ఎలా జీవిస్తారని ఆమె ప్రశ్నించారు. జగన్‌రెడ్డి పాదయాత్రలో 45 ఏళ్లకే మహిళకు పింఛన్ సౌకర్యం కల్పిస్తానని చెప్పి మోసం చేశారన్నారు. పెన్షన్ తొలగించడం ద్వారా లక్షలాది నిరుపేదల గొంతులు కోయడమేనన్నారు. పెనుకొండ నగర పంచాయితీ పరిధిలోని ఇందిరమ్మ ఇంట్లో నివశిస్తున్న నిరుపేదకు 158 ఇళ్లు ఉన్నాయంటూ పింఛన్ నిలిపివేత నోటీసు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ఇస్లాపురం గ్రామానికి చెందిన రామక్క రజక వృత్తి చేసుకుంటూ జీవనం సాదిస్తున్నారని భర్త నారాయణస్వామి పదేళ్ల క్రితమే మరణించాడని అప్పటి నుంచి రామక్కకు వితంతు పింఛన్ వస్తోందన్నారు. 158 ఇళ్లు ఉఆన్నయని, అవన్నీ 1,30,649 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్నాయని పింఛన్ నిలిపివేస్తున్నట్లు సచివాలయ ఉద్యోగులు నోటీసులు అందించారన్నారు. పింఛన్ నిలిపివేసిన వారిని పరామర్శించి పింఛన్లు వచ్చే వరకు పోరాడుతామని పింఛనర్లకు ఆమె భరోసా ఇచ్చారు. గుట్టూరు మాజీ సర్పంచు సూర్యనారాయణ, పెనుకొండ మండల మాజీ కన్వీనర్ శ్రీరాములు, త్రివేంద్రనాయుడు, కౌన్సిలర్ గీతా హనుమంతు, వాసుదేవరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాబయ్య స్వామి దర్గాలో మౌలిక వసతులు మెరుగు పరచండి

- వైఎస్ఆర్‌సిపి మైనార్టీ సెల్ నాయకులు



సబ్ కలెక్టర్‌తో మాట్లాడుతున్న నూర్‌బాషా

పెనుకొండ, డిసెంబర్ 27 ప్రభాతవార్త : పట్టణంలోని ప్రసిద్ది చెందిన శ్రీ బాబయ్య స్వామి దర్గా ఆవరణంలో మౌలిక వసతులు మెరుగు పర్చుడానికి చర్యలు చేపట్టాలని వైఎస ఆర్‌సిపి మైనార్టీసెల్ నాయకులు నూర్ బాబా సబ్ కలెక్టర్ కార్తిక్‌ను కోరారు. మంగళవారం బాబయ్య స్వామి దర్గా ప్రతినిధులు, పోలీసులు వక్స్‌బోర్డు అధికారులు, రెవెన్యూ, నగర పంచాయితీ కమిషనర్ తదితర అధికారులతో పలు సమస్యలపై సమావేశం నిర్వహించారు. దర్గా ఆవరణంలో నగర పంచాయితీ వేలం నిర్వహించే స్థలంపై సబ్ క లెక్టర్ తహశీల్దారు స్వర్ణలతకు ఫోన్ ఏసి వివరాలను కనుగొన్నారు. అనంతరం పలువురి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సిపి మైనార్టీ సెల్ నాయకులు బాబయ్య స్వామి వంశీకులైన నూరు బాబా మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి మౌలిక వసతులు లేక భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. లక్షలాది మంది భక్తులు వస్తే కనీసం మరుగుదొడ్ల, స్నానాల గదులు లేకపోవడంతో నానా ఇబబ ందులు పడుతూన్నరన్నారు. పసిపిల్లలకు పాలు ఇవ్వడానికి ఫీడింగ్ రూములు లేక తల్లులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వాహనాల పార్కింగ్ సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.4 కోట్లు నిధులు దర్గా అభివృద్ధికి మంజూరు చేశారని, ఈ నిధులతో అభివృద్ధి చర్యలు తీసుకోవాలని ఆయన సబ్ కలెక్టర్‌ను కోరారు. ప్రతి ఏటా వ్యాపార సముదాయాలు ఎగ్జిబిషన్ తదితర సముదాయాల వల్ల లక్షల్లో ఆదాయం వస్తున్న భక్తులకు మాత్రం ఇబ్బందులు తప్పడం లేదన్నారు. కమిషన్ వంశీ కృష్ణ భార్గవ్, దర్గా పీఠాధిపతి కుమారుడు నజర్ హుస్సేన్ తదితరులు పలు సమస్యలతోపాటు అభివృద్ధి విషయాలపై చర్చించారు. స్పందించిన కలెక్టర్ వేలంతోఆపటు ఇతర విషయాలను జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తానని, ఆయన ఆదేశాల మేరకు కలసికట్టుగా ఉరుసు ఉత్సవాలను జరుపుకుందామని పేర్కొన్నారు.

## గ్రామీణ యువకులలో ప్రతిభను ప్రోత్సహించాలి - బిజెపి కృష్ణానాయక్



సమావేశంలో మాట్లాడతున్న బిజెపి కృష్ణనాయక్

పావగడ, డిసెంబర్ 27 ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంత యువకులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని పావగడ అసెంబ్లీ టికెట్ బిజెపి ప్రబల ఆకాంక్షి కృష్ణానాయక్ తెలియజేశారు. మంగళవారం స్థానిక స్టేడియం మైదానం లో భూరతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అటల్ బిహారీ వాజ్ పేయి క్రికెట్ కప్ వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నాలుగు రోజుల నుంచి జరుగుతున్న ఈ క్రికెట్ పోటీలు ప్రశాంతంగా ముగిసాయని గ్రామీణ యువకులలో ప్రతిభను గుర్తించాలన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి గ్రామంలోనూ సంవతసరానికి రెండు సార్లు క్రీడా పోటీలు నిర్వహించి గ్రామీణ యువకులలోని ప్రతిభను ప్రోత్సహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవిశంకర్‌నాయక్, డాక్టర్ జి.వెంకటరామయ్య, కోటేశ్వర్‌రెడ్డి, నారాయణప్ప, నూర్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విజేతలకు వాజ్‌పేయి క్రికెట్ కప్‌ను అందజేశారు.

## కరోనా అంటే భయం వద్దు.. నిర్లక్ష్యం అంతకంటే వద్దు..- డా.శివానంద



ఆరోగ్య సిబ్బందితో అవగాహన సదస్సు

అగళి, డిసెంబర్ 27 ప్రభాతవార్త : కరోనా అంటే భయం వద్దని, అదే సమయంలో నిర్లక్ష్యం చేయక జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ శివానంద అన్నారు. అగళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బందితో కరోనా నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. కరోనా బిఎఫ్-7 వేరియంట్ చైనాను అట్టుడికిస్తోందని కరోనా రాకుండా ముందు జాగ్రత్తగా మాస్కులు తప్పనిసరిగా ధరించాలని వ్యక్తిగత దూరాన్ని పాటిస్తూ తరచూ చేతులు శుభ్రం చేసుకోవాలని తెలిపారు. కరోనా అంటే భయపడకుండా కరోనా రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. వ్యాక్సినేషన్ దాదాపు చేశామని, ఇంకా కరోనా వ్యాక్సిన్ వేసుకోని వారికి అది భర్తీ చేస్తామన్నారు. కరోనా రాకుండా ముందుగా జాగ్రత్తలు తీసుకుంటే మీకు మీ కుటుంబానికి, మీ గ్రామానికి రాష్ట్రానికి దేశానికి మంచి చేసిన వారు అవుతామని ఈ వేరియంట్ వల్ల వ్యాప్తి ఎక్కువగా ఉంటుందని అది రాకుండా ఈ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## టెండర్లు పిలిచిన భూమి ప్రభుత్వానిది

- నగర పంచాయితీ అభివృద్దే మా ధ్యేయం

- కమిషనర్ వంశీ కృష్ణ భార్గవ్



మాట్లాడుతున్న కమిషనర్ వంశీ కృష్ణ భార్గవ్

పెనుకొండ, డిసెంబర్ 27 ప్రభాతవార్త : ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శ్రీ బాబయ్య స్వామి ఉరుసు సందర్భంగాఎగ్జిబిషన్ ఏర్పాటు కోసం టెండర్లు పిలిచిన స్థలం ప్రభుత్వానికి సంబంధించి నది అని పెనుకొండ నగర పంచాయితీ కమిషనర్ వంశీ కృష్ణ భార్గవ్ పేర్కొన్నారు. మంగళవారం నగర పంచాయితీ కార్యాలయంలో విలేకర్లసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాబాయి స్వామి దర్గా పక్కన ఉన్న సర్వే నెంబర్ 222-3లో 10.33 ఎకరాల భూమి ఉందన్నారు. ఈ భూమి ఎలాంటి కట్టడాలు గాని ఇతర అభివృద్ధి పనులు చేపట్టలేదు అన్నారు. నగర పంచాయితీ అభివృద్ధి కోసం 30 రోజుల కాల వ్యవధి కింద ఎగ్జిబిషన్ వాహనాల పార్కింగ్ కోసం టెండర్లు పిలిచామన్నారు. ఈ విషయంపై కొందరు సోషల్ మీడియా ద్వారా పుకార్లు సృష్టిస్తున్నారని ప్రభుత్వ స్థలం కాబట్టే టెండర్లు పిలిచామన్నారు. వక్స్‌బోర్డు శ్రీ బాబయ్య స్వామి దర్గాకు సంబంధించిన భూములకు మాకు ఎలాంఇ సంబంధం లేదన్నారు. ఇబ్బందులకు గురి చేస్తున్న వారు ఆ భూములకు సంబంధించి వారివద్ద ఏమైనారికార్డులుఉంటే తీసుకురావాలన్నారు. వక్ఫ్‌బోర్డు నుంచి నోటీసులు వచ్చాయని వారికి సమాధానం చెప్పామన్నార. పట్టణం అభివృద్ధి కోసమే చర్యలు తీసుకుంటామన్నారు.

**టెండర్ ప్రక్రియ వాయిదా..** బాబయ్య స్వామి ఉరుసు నేపథ్యంలోఎగ్జిబిషన్ వాహనాల పార్కింగ్ కోసం నగర పంచాయితీ కమిషనర్ టెండర్లు ఆహ్వానించారు. ఈ రోజు టెండర్లను తీసుకుని ఎందుకు అధికారులు చర్యలు చేపట్టారు. వివిధ కారణాల వల్ల టెండర్ల ప్రక్రియ వాయిదా వేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. టెండర్, వేలం ప్రక్రియను తిరిగి ఎప్పుడు నిర్వహించేది తెలియజేస్తామన్నారు.

## పేదలకు స్థలంతో పాటు పక్కా గృహాలకై మహాపాదయాత్ర



పాదయాత్ర చేస్తున్న దృశ్యం

గుత్తి, డిసెంబర్ 27 ప్రభాతవార్త : జిల్లా వ్యాప్తంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు పక్కా గృహాన్ని నిర్మించి ఇవ్వాలని సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు ఓబుళు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంభూపాల్‌లు డిమాండ్ చేశారు. గుత్తి నుండి అనంతపురం కలెక్టరేట్ వరకు చేపట్టిన మహాపాదయాత్రను మంగళవారం స్థానిక గాంధీచౌక్ నుండి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 68288 మంది గృహాలు మంజూరు కాగా కేవలం 6 వేలు మాత్రమే పూర్తయ్యాయని 26 వేలు పునాది దశలో, 15 వేలు పైకప్పు దశలో వున్నాయన్నారు. స్థానికంగా సర్వే నెంబర్ 615లో 15 సంవత్సరాల క్రితం పేదలు గుడిసెలు వేసుకుని నివాసం వుంటున్నప్పటికి వారికి ఇప్పటి వరకు పట్టాలు ఇవ్వలేదని తక్షణం వారికి పట్టాలు మంజూరు చేసి పక్కా గృహాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. పక్కాగృహాలు మంజూరైన లబ్దిదారులకు 3వ అవకాశం కింద ప్రభుత్వమే ఇంటి నిర్మాణం పూర్తి చేయాల్సి వుండగా ఇప్పటి వరకు జిల్లాలో ఒక్క గృహ నిర్మాణం సైతం చేపట్టలేదని వారు విమర్శించారు. రెండు రోజుల పాటు పాదయా త్ర చేపట్టి 29న కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార క్రమంలో జిల్లా నాయకులు శ్రీనివాసులు, బాలరంగయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, నిర్మల, మండల కార్యదర్శి రామకృష్ణ, రేణుక, మల్లేష్, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు గుత్తి విద్యార్థి ఎంపిక



జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థి దిలీప్

గుత్తి, డిసెంబర్ 27 ప్రభాతవార్త : పట్టణంలోని సాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రెడ్డి, అనురాధల కుమారుడు దిలీప్‌రెడ్డి జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన ఇతను మణిపూర్‌లో జాతీయస్థాయిలో జరగనున్న సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో రాష్ట్రస్థాయి తరుపున ప్రాతినిథ్యం వహించనున్నారు. మంగళవారం మిజోరాం రాష్ట్రంతో జరిగే పోటీల్లో ఇతను ఆంధ్రా నుండి ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. భవిష్యత్తులో ఈ క్రీడాకారుడు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని పలువురు ఆకాంక్షించారు.

## సైకో పాలన పోవాలి సైకిల్ పాలన రావాలి

-మాజీ ఎమ్మెల్యే ఈరణ్ణ



ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే తేదేపా నాయకులు

మడకశిర, డిసెంబర్ 27 ప్రభాతవార్త; : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని మాజీ ఎమ్మెల్యే ఈరణ్ణ పేర్కొన్నారు. మంగళవారం మాజీ ఈరణ్ణ ఆధ్వర్యంలో మండలపరిధిలోని ఆమిదాలగొంది గ్రామంలో నిర్వహించిన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే ఈరణ్ణకు గ్రామ ప్రజలు హారతులిచ్చి పూలతో ఘనస్వాగతం పలికారు. భారీ ఎత్తున జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఈరణ్ణ మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నిలువునా ముంచేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక చర్యలను ఆయా గ్రామాలలో ఇంటింటికి తిరిగి వివరించారు. ప్రజల అభిప్రాయాల్ని లిఖిత పూర్వకంగా వ్రాసుకొని వారి మొబైల్స్ నుండి 9261292612 నెంబరుకు మిస్డ్ కాల్ ఇచ్చారు. మూడున్నరేళ్లుగా జగన్ రాష్ట్రాన్ని ముంచారని అవినీతి దాహానికి రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు జగన్ ట్యాక్స్ భయంతో ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయన్నారు. వైకాపా అరాచకాలను ప్రజలు అంతమొందించే రోజులు దగ్గరపడ్డాయని రాష్ట్రానికి జగన్మోహన్‌రెడ్డి పాలన మన ఖర్మ అనిన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాలివాహన అధ్యక్షుడు పోతులయ్య, మాజీ ఎంపిపి ఎల్లోటి ఆదినారాయణ, అశ్వత్తామప్ప, రాష్ట్ర వక్కలిగ అధ్యక్షుడు వియం.పాండురంగప్ప,జిల్లా కార్యదర్శి రవిభూషణ్, టిడి పల్లి మంజునాథ్, తాలూకా రైతు సంఘం అధ్యక్షుడు రాజగోపాల్, జిబి.సుధాకర్, జయరామిరెడ్డి, సన్నమారేగౌడు, రామాంజినేయులు, రామకృష్ణ, శ్రీనివాసులు, ప్రకాష్, టిడి పల్లి మంజునాథ్‌గౌడ్, కిష్టప్ప,అచ్చంపల్లి రమేష్,ఎంపిటీసి నాగోజి, ఈశ్వరప్ప, చంద్రశేఖర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రంగధామప్ప,రామకృష్ణప్ప నాగరాజు, అంజి, అజయ్‌కుమార్ తదితర తేదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు డ్రోన్ల వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమం

- రైతులు,ప్రజా ప్రతినిధులు సద్వినియోగం చేసుకోండి వ్యవసాయ అధికారి ఎం. నివేదిత

రొద్దం, డిసెంబర్ 27 ప్రభాతవార్త : మండల పరిధిలోని పెద్ద గువ్వలపల్లి గ్రామంలోని అంజనరెడ్డి పొలంలో బుధవారం ఉదయం 10 గంటలకు వ్యవసాయ కృషి విజ్ఞాన్ కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయంలో డ్రోన్ ల వినియోగం, రసాయని మందుల పిచికారి డ్రోన్ వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ అధికారి ఎం. నివేదిత తెలిపారు. కావునా రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని డ్రోన్‌ల ఉపయోగాలనుగురించి తెలుసుకోవాలని ఆమె సూచించారు.

## గ్రీన్‌ఫీల్డ్ హైవే భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలి

-తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేసిన సిపిఐ నాయకులు



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

గోరంట్ల, డిసెంబర్ 27 ప్రభాతవార్త : గ్రీన్‌ఫైల్డ్ హైవేకు భూములు కోల్పోయిన రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం చేయాలంటూ సిపిఐ నాయకులు మంగళవారం తహశీల్దార్ రంగనాయకులుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా గోరంట్ల మీదుగా కదిరి వైపు వెళుతున్న హైవే కొరకు రైతులకు కడుపు నింపే భూములు కోల్పోతున్నా వారికి తగిన ధరను కల్పించాలని లేని పక్షాన ఆ భూముల్లో హైవే ఫీల్డ్‌ను వేయకుండా రైతుల పక్షాన సిపిఐ అడ్డుగా నిలుస్తుందని రైతులను గుర్తించి భూమిని కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తూ తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సుధాకర్, సహాయ కార్యదర్శి సురేష్‌బాబు, మండల కౌన్సిల్ సభ్యులు బ్రహ్మాచారి, మహేష్, శంకర, బాబు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం ఏడిసిసి బ్యాంకు తనిఖీ చేసిన ఛైర్మన్ ఎం లిఖిత



తనిఖీ చేస్తున్న ఎడిసిసి బ్యాంకు ఛైర్మన్ ఎం.లిఖిత

ధర్మవరం, డిసెంబర్ 27 ప్రభాతవార్త : ధర్మవరం ఏడిసిసి బ్యాంకు కార్యాలయంను, బ్యాంకు ఛైర్మన్ ఎం.లిఖిత మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బ్యాంకు ద్వారా రైతులకు ఎంత వరకు రుణ సహాయం చేసింది. రికవరీ వివరాలు ఏమిటి అన్న విషయం, గురించి పరిశీలించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ.. అర్హులు అయిన రైతన్నలకు జగనన్న తోడు రుణాలు, వ్యవసాయ రుణాలు ఇవ్వాలని ఆమె ఆదేశించారు. ఇతర బ్యాంకుల కంటే మన బ్యాంకు ప్రగతి రంగంలో మరింత ముందంజ వేయాలని అందుకు ఖాతా దారులు సిబ్బంది సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్స్ నాగార్జున, చంద్ర, రహంతుల్లా, అసిస్టెట్ నాగవేణి, ప్రేమ్, సునీల్, అంజలి, లక్ష్మిప్రసన్న, అలాగే సొసైటీ సిబ్బంది గొట్లూరు పిఏసిఎస్ మేనేజర్ ఎస్.నారాయణస్వామి, రామగిరి పిఏసిఎస్ మేనేజర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జూనియర్ బాలుర హాకీ జట్టు ఎంపిక



హాకీ సబ్ జూనియర్ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

ధర్మవరం, డిసెంబర్ 27 ప్రభాతవార్త : సబ్ జూనియర్ బాలుర హాకీ జట్లఎంపిక కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం 10 గంటలకు స్థానిక హై స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించారు. ఈ ఎంపిక హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్‌ప్రెసిడెంట్ బుధవారం సూర్యప్రకాష్, సీనియర్ హాకీ క్రీడాకారులు చంద్రశేఖర్, అరవింద్‌గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సూర్యప్రకాష్ మాట్లాడుతూ.. ఈనెల 28 నుంచి 31 వరకు వైజాగ్‌లో నిర్వహించే సబ్ జూనియర్ హాకీ పోటీల్లో పాల్గొనే జట్టును ఎంపిక చేయడం జరిగిందన్నారు. జట్టు సభ్యులు గా నవీన్, మహబూబ్‌బాషా, పవన్‌కుమార్, దుర్గాప్రసాద్, అఖిల్‌కు మార్‌రెడ్డి, అభిషేక్, సాయినంద, రవి, వెంకట అభిషిక్త్, వంశి, మహ్మద్ ఆర్షిద్, శబరీష్‌గౌడ్, భరద్వాజ్, మనోజ్, సంతోష్, ఆనంద్, శశాంక్, లోకేష్ తదితరులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ జట్టుకు మేనేజర్‌గా అరవింద్‌గౌడ్, కోచ్‌గా సాయి వ్యవహరిస్తున్నట్లు సూర్య ప్రకాష్ తెలిపారు.

## సేవా భావం చాటుతున్న టిడిపి మహిళా నాయకురాలు సవితమ్మ

- ప్రతి నెల గర్భవతులకు భోజన సౌకర్యం

- సంతోషం వ్యక్తం చేసి గర్భవతులు



భోజనాలు వడ్డిస్తున్న సవితమ్మ

రొద్దం, డిసెంబర్ 27 ప్రభాతవార్త : మండల వా ్యప్తంగా ఉన్న గర్భవతులకు సేవా భావంతో ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ టిడిపిరాష్ట్ర కార్యనిరా ్వహక మహిళా కార్యదర్శి సవితమ్మ ప్రతినెలగర్భం దాల్చి న మహిళలు ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో రుచికరమైన భోజనాలు ఏర్పాటుచేసి సేవాభావం చాటుతున్నారు. మంగళవారం రొద్ద మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతుల కు ఉచితంగా వివిధ రకాల రుచికరమైన వంటలతో కూడిన భోజనాలు ఏర్పాటు చేసి ఆరోగ్యంగా ఉండాలని భోజనాలు స్వయాన వడ్డించారు. సేవా భావంతో భోజనాలు ఏర్పాటు చేసిన సవితమ్మకు గర్భవతులకు, మహిళలు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉర్దూ పాఠశాలలను, ఉపాధ్యాయుల పోస్టులను కాపాడండి

-పాఠశాల విద్యాకమీషన్ సురేష్‌కుమార్‌కు వినతిపత్రం అందచేసిన లయన్ ఇమామ్‌బాష



వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

గోరంట్ల, డిసెంబర్ 27 ప్రభాతవార్త : రాష్ట్రసమగ్ర శిక్ష కార్యాలయంలో పాఠశాల విద్యాకమీషనర్ సురేష్‌కుమార్‌ను కలిసి రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూట) రాష్ట్ర అధ్యక్షులు లయన్ ఇమాంబాష, అసోసియే షట్ అధ్యక్షులు సయ్యద్ ముస్తాఖ్‌హుసేన్‌లు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రాష్ట్రంలోని ఉర్దూ సెక్షన్ పాఠశాలలను, అందులో విధులు నిర్వర్తిం చే ఉర్దూ ఉపాధ్యాయుల పోస్టులను క్రబద్దీకరణ నుండి మినహాయింపు ఇస్తూ యదావిధిగా కొనసాగించాలని, కొన్ని జిల్లాల్లో ఉన్నతాధికారుల ఆదేశాలకు విరుద్దంగా ఉర్దూ మీడియం 3,4,5 తరగతులు ఇతర మీడియం ఉన్నత పాఠశాలల్లో వీలనం చేశారని వివరించారు. అదేవిధంగా ఉర్దూ ప్రాథమికోతన్న పాఠశాలల్లో అవసరమైన ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, ఉర్దూ మీడియం ఉర్దూ, తమిళం, కన్నడ, ఒరియాలో ఉపాధ్యా య విద్యార్థి నిష్పత్తి 1 : 15గా ఆదేశించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూట రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అబ్దుల్‌మునాఫ్, రాష్ట్ర సహాయ ఆర్థిక కార్యదర్శి ముహమ్మద్‌రఫీ, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్‌సమీవుల్లా, ఏలూరు జిల్లా నాయకులు ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## దాడులతో రాజ్యాంగ కనీస హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం

శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), డిసెంబర్ 27, ప్రభాతవార్త



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాణిక్యంబాబా, సుహెల్ అహ్మద్‌లు

తెలుగుదేశం పార్టీ నాయకులపై, మైనారిటీ నాయకులపై దాడులు నిర్వహిస్తున్న వైకాపా ప్రభుత్వం రాజ్యాంగం యొక్క కనీస హక్కులను కాలరాస్తోందని కొత్తచెరువు మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా, తెదేపా నియోజకవర్గ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి సుహెల్ అహ్మద్‌లు ఖండించారు. మంగళవారం కొత్తచెరువులోని మాణిక్యం బాబా కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రంలో అరాచక చర్యలు నెలకొన్నాయని, మానవతా విలువలు కోల్పోతూ ఒక ముస్లిం మైనారిటీకి చెందిన షెక్ ఇబ్రహీంపై దాడులు జరిపి హతమార్చడం దారుణమన్నారు. ప్రభుత్వ వైఖరిపై గళం విప్పిన వారిపై దాడులు జరిపడం అన్యాయమని, దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అలాగే తెలుగు దేశం పార్టీ కార్యకర్తల అయిన ఆంబులెన్స్ రమేష్‌పై పెదరాసు సుబ్రమణ్యం అనుచరులు దాడులు నిర్వహించడం తగదని, ప్రజా స్వామ్యంలో ఇది హేయమైన చర్యగా పేర్కొన్నారు. దాడులు నిర్వహిస్తున్న వారిని, వారికి ప్రోత్సాహం అందిస్తున్న వారిని వెంటనే అరెస్ట్ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దాడులు జరిపిన వారిపై పార్టీ నుండి బహిష్కరిస్తున్న మాజీ మంత్రి, తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ పల్లె రఘునాథ్ రెడ్డి తీసుకున్న నిర్ణయంపట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైకిల్‌షాపు బాబా, షబ్బీర్ అలీ, కొలిమి హారూన్, హిదయతుల్లా, నాసిర్, అల్లాబకాష్, షౌకత్, నబి, రిజ్వాన్, ఇర్ఫాన్, ఫర్హత్ తదితరులు పాల్గొన్నారు.

05ATP27FF_05ATP27FF.qxd 27-12-2022 PM 11:43 Page 1



# ఆర్‌ఎస్‌వైఎఫ్ నాయకుని ఆగడాలకు కళ్ళెం వేయండి

## - ఎస్పీ, జేసికి వినతిపత్రం సమర్పించిన కరస్పాండెంట్లు

కదిరి, డిసెంబర్ 27, ప్రభాతవార్త : కదిరి పట్టణంలోని రాయలసీమ విద్యార్థి యూనియన్ ఫెడరేషన్(ఆర్‌ఎస్‌వైఎఫ్) అనే విద్యార్థి సంఘం పేరుతో గత తొమ్మిది నెలలుగా చందాలు ఇవ్వాలని, ప్రైవేటు పాఠశాలల్లో మైదానాలు లేవని, వసతులు సరిగా లేవని తమను తరచూ వేదింపులకు గురిచేస్తున్నారంటూ మంగళవారం సత్యసాయి జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్‌సింగ్, జాయింట్ కలెక్టర్ చేతన్‌కు కదిరి డివిజన్ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం వినతి పత్రం సమర్పించారు. వారు ఈ సందర్భంగా తొలుత స్థానిక ఎమ్మెల్యే సిద్ధారెడ్డి వద్దకు వెళ్లి రాయలసీమ విద్యార్థి సంఘం నాయకులు చేస్తున్న ఆగడాలపై బోరున విలపించారు.

అనంతరం ఎమ్మెల్యే స్పందిస్తూ సిఐ దృష్టికి తీసుకువెళ్లి ఈ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రైవేటు పాఠశాలల జిల్లా అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, సిఆర్‌ఓ రవిచంద్రారెడ్డితో పాటు కదిరి డివిజన్ ప్రసిడెంట్ క్రిష్ణ మూర్తి, ప్రధాన కార్యదర్శి శేషానందరెడ్డిలు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అప్పుసప్పులు చేసి విద్యాసంస్థలు నెలకొల్పడం జరిగిందన్నారు. ఎంతో మంది నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పిస్తున్నామన్నారు. మరీ ముఖ్యంగా ప్రభుత్వం నిర్ణయించన మేరకే ఫీజులను వసూలు చేసుకుంటూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నామన్నారు. అయితే తమకు రాయలసీమ విద్యార్థి సంఘం నాయకుల నుంచి బెదిరింపులు, దౌర్జన్యాలు ఇటీవల కాలంలో అధికమై విద్యపైన సరైన దృష్టిని నిలపలేకపోతున్నామన్నారు. వీరి ఆగడాలు, దౌర్జన్యాలు ఇలాగే కొనసాగితే తాము మూకుమ్మడిగా పాఠశాలలను మూసుకోవాల్సిన పరిస్థితి దాపురించదన్నారు.



ఎస్పీకి వినతిపత్రం అందచేస్తున్న ప్రైవేటు పాఠశాల యాజమాన్యం

ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం మొత్తం ఆర్ ఎస్‌వైఎఫ్ నాయకులపై తమకు ఫిర్యాదు చేయడం మంచి పరిణామం అని సిఐ తమ్మిశెట్టి మధు వెల్లడించారు. గత కొన్ని నెలలుగా ఈ విద్యార్థి సంఘం నాయకుల ఆగడాలు, దౌర్జన్యాలు తమ దృష్టికి వచ్చాయన్నారు. వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని సిఐ హామీ ఇచ్చారు. ఇదే సందర్భంలో ప్రైవేట పాఠశాలల కరస్పాండెంట్‌లు మాట్లాడుతూ పోలీసులు ఆర్‌ఎస్‌వైఎఫ్ నాయకులపై సరైన చర్యలు తీసుకోకపోతే ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రైవేటు పాఠశాలలు బంద్ నిర్వహించి రోడ్డు దిగ్బంధన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సాదిక్‌బాష, నాయకులు శంకర్‌రెడ్డి, కరస్పాండెంట్‌లు శ్రీనివాసులు, రాజు, చాంద్‌బాష, ఆజాద్, ఆలీం, కుమార్, అమరనాథ్, చలపతి, గంగరాజు, బ్లూమూన్ శివశంకర్, ఆజాద్ మోడల్ అనవ్వర్, జాహ్నవి, మహబూబ్‌బాష పాల్గొన్నారు.

# ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

అమడగూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని జెకెపల్లి గ్రామ పంచాయతీలో బుధవారం నిర్వహించనున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో మండల నాయకులు, కార్య కర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి టైలర్ రమణ, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, టిఎన్‌టియుసి అధికార ప్రతినిధి స్టూడియో మూర్తి, తెలుగు యువత కృష్ణారెడ్డి, మాజీ సర్పంచు కాసుల వెంకటరమణ, ఐటిడిపి మండల అధ్యక్షులు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఇద్దరి హెచ్‌ఎంల సర్టిఫికెట్ల పరిశీలన

## - మెడికల్ బోర్డుకి పంపాలని ఆర్జెడి ఆదేశం

వార్త ప్రభావం



కసేపల్లి హెచ్‌ఎం విద్యార్హత సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న ఆర్జెడి



నార్పల హైస్కూల్ హెచ్‌ఎం ఎస్‌ఆర్‌నిపరిశీలిస్తున్న ఆర్జెడి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

.ప్రిఫరెన్సియల్ క్యాటగిరి నిబంధనల వలన పలువురు హెచ్‌ఎంలు, టీచర్లు పాయింట్లు కోసం తొక్కుతున్న అడ్డదారులు, మరికందరు నష్టపోతుండడంపై ఈ నెల 27న వార్త దినపత్రికలో ప్రిఫరెన్సియల్ కేటగిరి నిబంధనల వల్ల కొందరికి లాభవం.. మరికొందరికి నష్టం.. అనే శీర్షికతో మంగళవారం కథనం ప్రచురితమైంది, ఈ కథనానికి విద్యాశాఖ ఆర్జెడి, అనంతపురం డీఈఓ యం.వెంకటకృష్ణారెడ్డి స్పందించారు. నార్పల మండలం కేసేపల్లి హైస్కూల్ హెచ్‌ఎం, బుక్కరాయ సముద్రం హైస్కూల్ హెచ్‌ఎంలను మంగళవారం జిల్లా సైన్స్ సెంటర్‌కి పిలిపించుకుని అనంతపురం డిప్యూటీ డీఈఓ పద్మప్రియతో వారి సర్టిఫికెట్లను, ఎస్‌ఆర్‌లను పరిశీలన చేయించారు. కేశేపల్లి హైస్కూల్ హెచ్‌ఎం కుమారుడుకి సంబంధించిన విద్యార్హత సర్టిఫికెట్లను ఎంక్వైరీ చేసి రిపోర్టు అందజేయాలని, అదే విధంగా బికెఎస్ హెచ్‌ఎం అంగవైకల్యం సర్టిఫికెట్‌ని మెడికల్‌బోర్డుకు పంపించాలని డివైఈఓని ఆర్జెడి ఆదేశించారు. విచారణ నివేదిక ఆధారంగా మెడికల్ బోర్డు రిపోర్టు ఆధారంగా తదుపరిచర్యలు తీసుకుంటామని ఆర్జెడి తెలిపారు.

# మృతుని కుటుంబాన్ని 'కొత్తకోట' పరామర్శ



భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి

నల్లమాడ డిసెంబర్ 27 ప్రభాతవార్త,

మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన వైకాపా సీనియర్ నాయకుడు, గ్రామ కమిటీ అధ్యక్షులు టీడీ కేశవరెడ్డి సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ నేత, సీఈసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి మంగళవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని సోమశేఖర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. అనంతరం అదే గ్రామంలో ఆ పార్టీ నాయకులను పరామర్శించి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కొత్తకోట సర్పంచు కేశప్ప, రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ క్యాలెండర్ల ఆవిష్కరణ



యుటిఎఫ్ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ -2023 డెయిరీ,క్యాలెండర్‌ను మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, పశ్చిమ రాయలసీ గ్రాడ్యుయేట్ఎమ్మెల ఈస అభ్యర్థి డా.పోతుల నాగరాజు ఆవిష్కరించారు. ఈసందర్భంగా డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ.. మనం కొత్త సంవత్సరంలో ప్రభుత్వంతో పోరాడి సాధజం చుకోవాల్సిన విద్యా రంగ సమస్యలు ఆర్థిక పరమైన సమస్యలు చాలా ఉన్నా యన్నారు. ముఖ్యంగా సిపిఎస్ రద్దుచేసి, ఓపిఎస్‌ను అమలు చేసే వరకు పోరాటం కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# ఉచితంగా ట్యాబ్‌ల పంపిణీ హర్షణీయం - వైఎస్ఆర్‌టిఎఫ్



ఎమ్మెల్యేను గజమాలతో సత్కరిస్తున్న వైఎస్ఆర్‌టిఎఫ్ నాయకులు

నంబులపూలకుంట, డిసెంబర్ 27, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కది రి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యా ర్థులకు ట్యాబ్‌లు పంపిణీచేయడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్సార్‌టీఫ్ నాయకులు ఎమ్మెల్యే సిద్దారెడ్డిని గజమాలతో సత్కరించడం జరిగింది. వైఎస్ఆర్‌టిఎఫ్ నాయకులు గంగాధర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డిలు మాట్లా డుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఒక్కో ట్యాబ్ ధర రూ.13వేలు అవుతుందని, అందులో కంటెంట్ రూ. 20000దాకా అవుతందని, వీటిని ప్రభుత్వం ఉచితంగా ఇవ్వడం హరణీయ మన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలు ఎక్కువగా చదివే ప్రభుత్వ పాఠశాలో నాడు-నేడు, గోరు ముద్ద, విద్యాకానుక, అమ్మఒడి లాంటి ఎన్నో కార్యక్రమాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్య క్రమం లో ఆంజినేయులు నాయక్, అశోక్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తొలగించిన పింఛన్‌లు పునరుద్ధరించాలి

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 27, ప్రభాతవార్త : వివిద కారణాలతో తొలగించిన పింఛన్‌లను పునరుద్ధరించాలని కోరుతూ పుట్టపర్తి నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ఆంజనేయులు ఆధ్వర్యంలో తహశీల్దార్ శ్రీధర్‌కు వినతిపత్రం అందచేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం సిపిఐ మండల కార్యదర్శి చలపతి, నాయకులు క్రిష్ణారెడ్డి, రత్నాబాయ్, రామాంజులు, దేవేంద్రలతో కలసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంజినేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వివిధ కారణాలతో పింఛన్‌లు తొలగించడం బాధాకరం అన్నారు. కేవలం పింఛన్‌పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న వారిని పరిగణలోకి తీసుకోకుండా ఉన్నఫలంగా తొలగించడం సమంజసం కాదన్నారు. కొత్త పింఛన్‌లు మంజూరు చేసిన ప్రతి సారి నిబంధనల పేరుతో పాత పింఛన్‌లను తొలగించడం ఎంత వరకూ సమంజసం అని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా నిబంధనలు సడలించి అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ కొనసాగేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు

# పలు అంశాలపై కమీషనర్‌తో చర్చించిన జె.సి



మున్సిపల్ కమీషనర్‌తో మాట్లాడుతున్న జె.సి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పలు అంశాలపై మున్సిపల్ కమీషనర్‌తో చర్చించారు. ఇందులో భాగంగా పట్టణంలో నెలకొన్న అండర్‌డ్రైనేజి, మంచినీటి సమస్య, ఈ నెలలో జరగబోవు మున్సిపల్‌కౌన్సిల్ సమావేశం గురించి చర్చించారు. అదేవిధంగా పట్టణంలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆయన కమీషనర్‌కు సూచించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి జె.సి బయటకు వస్తున్న సమయంలో అప్పుడే మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనాథ్‌రెడ్డితో జె.సి ముచ్చటించారు. ఒకప్పుడు దేశంలోనే నెంబర్-1 మున్సిపాలిటీగా వెలుగొందిన తాడిపత్రి మున్సిపాలిటీ నేడు ఇంజనీరింగ్ విభాగం వారి నిరక్ష్యం వైఖరి కారణంగా సమస్యలతో సతమతమవుతోందని జె.సి ప్రభాకర్‌రెడ్డి ఎస్ఇ దృష్టికి తీసుకొచ్చారు.

# పిల్లల భవిష్యత్తు ఉన్నతంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం - జెడ్‌పిటిసి



విద్యార్థినికి ట్యాబ్ అందచేస్తున్న దృశ్యం

యల్లనూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

పిల్లల భవిష్యత్తు ఉన్నతంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపిపి గంగాదేవి, జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోధనాంశాలతో కూడిన సమాచారాన్ని ట్యాబుల్లో పొందుపర్చడం జరిగిందన్నారు. విద్యార్థులకు అర్థమయ్యేలా మంచి వీడియోలో వున్నాయన్నారు. పేద విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం డిజిటల్ విద్య అందించాలని చదువులో సమానత్వం వుండాలనే ఉద్దేశ్యంతో పిల్లల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. అలాగే పిల్లలకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు కిరణ్‌కుమార్, సెకండ్ వైస్ఎంపిపి వెంకటరంగయ్య, ఎంఇఒ చంద్రశేఖర్, సర్పంచు పెద్దఓబుళమ్మ, ఎంపిటిసి తిమూర్తి, ఉపసర్పంచు కొత్తమిద్దె సూరి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో బడిపిల్లలకు బస్సుసౌకర్యం

యల్లనూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని కోడుమూర్తి గ్రామానికి చెందిన మోడల్‌స్కూల్‌లో చదివే పిల్లల కోసం శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆర్టీసి వారితో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించారు. గత నెలలో కోడుమూర్తి పంపుహౌస్ దగ్గర నీరు విడుదల చేయడానికి వచ్చినప్పుడు అక్కడ దారిలో కూలీలను చూసి ఆగినప్పుడు కోడుమూర్తి గ్రామానికి చెందిన వారు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ మా పిల్లలు చిలమకూరు మోడల్‌స్కూల్‌కు వెళ్లాలంటే చిత్రావతి నది పారుతూ రోడ్డు కోతకు గురైందని దీంతో పిల్లలు యల్లనూరు వరకు నడుచుకుంటూ వెళుతూ అక్కడి నుండి బస్సులో వెళుతున్నారన్నారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందించి ఆర్టీసి అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించారు. దీంతో ఎమ్మెల్యేకు పిల్లల తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



బస్సు ఏర్పాటు చేసిన దృశ్యం

# శ్రీరంగనాథస్వామికి అభిషేకాలు

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాసం 11వ రోజు సందర్భంగా ఉదయం స్వామివారికి సుప్రభాతసేవ, అభిషేకం, తిరుప్పావైసేవాకాలంతో పాటు తోమాలసేవ, సహస్ర తులసి దళార్చన, నివేదన, శాత్తుమొరై, మహామంగళహారతి తదితర పూజలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడి సాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీం పాల్గొన్నారు.



శ్రీరంగనాథస్వామిని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

# రేషన్‌షాపును ఆకస్మికతనిఖీ చేసిన జిల్లా పౌరసరఫరాల అధికారి



రేషన్ దుకాణాన్ని పరిశీలిస్తున్న పౌరసరఫరాల అధికారి శోభారాణి

పెద్దపప్పూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రేషన్‌షాపును మంగళవారం జిల్లా పౌరసరఫరాల అధికారి శోభారాణి ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న రేషన్ సరుకుల తూకాల్లో తేడాలు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సరుకుల పంపిణీ గురించి కార్డుదారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా సకాలంలో రేషన్ పంపిణీ చేయాలన్నారు. వేలిముద్రలు పడని వృద్ధుల కార్డుల వివరాలు డిఎస్ఓ కార్యాలయానికి పంపాలని అధికారులను ఆదేశించారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షర్మిల, రెవెన్యూ సిబ్బంది, డీలర్లు పాల్గొన్నారు.

# పనిఒత్తిడి తగ్గించాలని ఇన్‌చార్జ్ ఎంపిడిఒకు వినతి

యల్లనూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

పనిఒత్తిడి తగ్గించాలని కోరుతూ మండలంలోని డిజిటల్ అసిస్టెంట్లు మంగళవారం ఇన్‌చార్జ్ ఎంపిడిఒ రామచంద్రారెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను ఏపి సేవపోర్టల్ సర్వీసు మరియు ఆధార్ సర్వీస్‌కు మాత్రమే పరిమితం చేయాలని ఇతర సిబ్బంది పనులు కేటాయించకూడదని వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి విజయశేఖర్‌నాయుడు, మండలంలోని డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



ఇన్‌చార్జ్ ఎంపిడిఒకు వినతి పత్రం అందచేస్తున్న దృశ్యం

# స్థల సమస్య పరిష్కరించాలని రోడ్డుపై బైటాయింపు

యాడికి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

దాదాపు నాలుగు మాసాల నుండి యాడికి సర్వేనెంబర్ 449, వెంగమనాయుడు కాలనీ, కమలపాడు రోడ్డులో బుడగజంగాల స్థలములో ఓ పార్టీ నాయకుడు అక్రమంగా బండలు పాతారని స్పందనలో అర్జీ ఇచ్చారు. అనంతపురంలో ఇచ్చిన అర్జీని స్థానిక తహశీల్దార్ మరియు సర్వేయర్లు ఆ స్థలము బుడగజంగాలకే వర్తిస్తుందని తేల్చినట్లు ఎంఆర్‌పిఎస్ నాయకులు తెలిపారు. స్థలం సర్వే చేయించి గత నెల 21వతేదీన డివిజనల్ సర్వేయర్‌తో సర్వే చేయగా అక్రమంగా బండలు పాతిన స్థలం బుడగజంగాల వారు కొన్న సర్వేనెంబర్ 449లోకే వస్తుందని లింకులతో సహా స్కెచ్ ఇవ్వడం జరిగినట్లు ఎంఆర్‌పిఎస్ నాయకులు పేర్కొన్నారు. బండలను న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని పలుమార్లు పోలీసులకు విన్నవించగా వారు నిర్లక్ష్యం వహించినట్లు ఎంఆర్‌పిఎస్ నాయకులు తెలిపారు. వారి తీరుకు నిరసనగా బుగ్గ - గుత్తి ప్రధాన రహదారిపై బైటాయించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానటరింగ్ పెద్దపుల్లయ్య, ఎంఆర్‌పిఎస్ నరసింహులు, కుళ్లాయప్ప, సూర్యుడు, రామాంజి, ఆది, నాగన్న, బుడగజంగాలు పాల్గొన్నారు.



రోడ్డుపై బైటాయించి నిరసన తెలుపుతున్న దృశ్యం

# తహశీల్దార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోండి

యాడికి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

యాడికి తహశీల్దార్ అకుంఠిత దీక్షా, దక్షతతో మండల ప్రజల సమస్యలు తీర్చడం పట్ల తనదైన ముద్రవేశారని, అయితే కొందరు అపరిచితులు తహశీల్దార్ పనితీరు సరిగాలేదంటూ ఫ్లెక్సీని కార్యాలయం ముందు కట్టడాన్ని మాల మహానాడు నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. మంగళవారం యాడికి సిఐ రామకృష్ణకు వినతిపత్రం అందచేశారు. తహశీల్దార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అపరిచిత వ్యక్తులను కఠినంగా శిక్షించాలని వారు వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు సురేష్, విజయ్, రత్నకుమార్, ఇమ్మానుయేల్, ఓబయ్య, తదితరులు పాల్గొన్నారు.



సిఐకి వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

# మండలాన్ని సందర్శించిన జెడ్‌పి సిఇఒ భాస్కర్‌రెడ్డి



రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం



డంపింగ్‌యార్డును పరిశీలిస్తున్న దృశ్యం

యాడికి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని యాడికి, రాయలచెరువు, తదితర గ్రామాలను మంగళవారం జిల్లా పరిషత్ సిఇఒ భాస్కర్‌రెడ్డి సందర్శించారు. ఆయా గ్రామాల్లోని డంపింగ్ యార్డులను పరిశీలించారు. చెత్తతో సంపద తయారీ కేంద్రాలు ముఖ్యంగా ఆయా గ్రామాలు పరిశుభ్రతతో పాటు గ్రామాభివృద్ధికి ఆర్థిక చేయూత నందిస్తాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం సచివాలయాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటేష్, కార్యదర్శులు, సచివాలయం ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

నార్పల రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని కస్తూరిబా పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న శ్రీనిధి అనే విద్యార్థిని విద్యాలయం సిబ్బంది మందలించారని బాత్‌రూంలోకి వెళ్లి ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వివరాలు ఇలా వున్నాయి. శ్రీనిధి క్రిస్మస్ సెలవులకు వెళ్లి రెండు రోజులు ఆలస్యంగా పాఠశాలకు రావడంతో విద్యాలయం సిబ్బంది మందలించారు. దీంతో విద్యార్థిని ఈ అఘాయిత్యానికి పాల్పడింది. దీంతో విద్యార్థిని చికిత్స నిమిత్తం అనంతపురం వైద్యశాలకు తరలించారు.

